ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి చందాలు

	సంవత్సరానికి	ఆరు నెలలకు	త్రైమాసానికి
	చందా	చందా	చందా
ఒక నెలకు	3-00	1-06	0-40
మీదు నెలలకు	14-88	16-50	19-00
అర సంవత్సరానికి	29-70	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

విలేకరులకు: సర్క్యులేషన్ మేనేజరు
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి



సంపుటి 12 : సంచిక 60 * సికిందరాబాద్ 1—12—1971 బుధవారం 6 పేజీలు : 16 పైసలు

బంగ్లాదేశ్ నుండి వెంటనే పాక్ సేనల నిష్క్రమణకు ప్రధాని అభ్యర్థన

నిజాయితీ నిరూపణకు అదొక్కటే మార్గమని రాజ్యసభలో స్పష్టీకరణ

పొరుగునే మానవ మారణహోమం జరుగుతుంటే ఇక సహనం కుదరదని హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 30 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ నుండి పాకిస్తాన్ తన సేనలను ఉపసంహరించుకోవడం ఒక్కటే వారు నిజంగా శాంతిని కాంక్షిస్తున్నారని ప్రదర్శించుకోడానికి మార్గమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఇటీవల విదేశాలలో తాను జరిపిన పర్యటనవల్ల రాజ్యసభలో చర్చకు సమాధానమిస్తున్న ప్రధాని రానున్న కొన్ని నెలలు భారత ప్రజలకు, బంగ్లాదేశ్ ప్రజలకు కూడా గడ్డురోజులని ప్రధాని హెచ్చరించారు అయితే భారత ప్రజలు బంగ్లాదేశ్ ప్రజలు ఈ గడ్డు కాలాన్ని అధిగమించి తమ లక్ష్యాలను సాధించగలరని ఆమె నమ్మకాన్ని ప్రకటించారు.

రేపు ఎన్నికలు జరగనున్నాయ్ ఎవ్వరూ శాంతం చెప్పలేరు. ఏం జరిగినా మనమేమీ చేసినా (నడవడు) పరిస్థితిలో వెంటనే మార్పులేమీ రాబోవు అని అన్నారు ముక్తివాహిని బలం ధైర్యంగా పోరాటం సాగిస్తున్నదనీ వారికి మానవోయ సానుభూతులు ఉంటాయని ప్రధాని అన్నారు

సరిహద్దులోనుండి సేనలను ఉపసంహరించుకోవాలని తాని కొన్ని దేశాలు ముఖ్యంగా అమెరికా చేసిన సూచనను గురించి ప్రస్తావిస్తూ గతంలో రెండుసార్లు పాకిస్తాన్‌వల్ల హామీ దారికి గురైనామని గనుక మళ్లీ అటువంటి వమాదాన్ని తెచ్చి పెటుకోదలచుకోలేదనీ ఆమె స్పష్టంచేశారు

"సేనల ఉపసంహరణ వాస్తవమేనే అయితే ఉపసంహరించడం వలనేనని బంగ్లాదేశ్‌లోని పాక్ సేనలని అవి తమ స్వస్థలానికి దాదాపు దూరప్రాంతంలో ఉన్నాయి పశ్చిమ పాకిస్తాన్‌లోని తమ కుటుంబాలవారిని తిరిగి కలుసుకోడానికి వారు వెళ్లిపోవాలని నా అభిప్రాయం" అన్నారు ప్రధాని

బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ సేనల ఉనికి మన భద్రతకు ప్రమాదకరమని ఆమె అన్నారు

వధ్యపెట్టే యత్నాలు

సరిహద్దు పరిస్థితిపై భద్రతామండలిలో చర్చలేవదీయడానికి జరుగుతున్న ప్రయత్నం పాక్ ఎత్తుగడేనని, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని పెద్దదోవపట్టించడం ఉద్దేశ్యమని ప్రధాని అన్నారు ఈ ప్రయత్నాలలో తోడ్పడిన వారినందరినీ భారత ప్రజలు శంకించడం తప్పదన్నారు.

పొరిమిన్చు పారి నర్యుడు శ్రీ జి మురహరి స్వాతంత్ర్య యోధులకు పూర్తి సహాయాన్ని అందజేయాలని కోరారు

రాజ్యసభలో ప్రధాని విదేశయాత్రపై ఆదు గంటలపాటు చర్చ జరిగినది

అడ్‌హాక్ కమిటీ జాబితా నేడు వెల్లడి కాకపోవచ్చు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
న్యూఢిల్లీ నవంబర్ 30

రాష్ట్ర అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీ సభ్యుల పేర్లు వరి రెండురోజులలోగా ప్రకటితం కాకపోవచ్చునని ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ దేవ్‌దజిత్ యాదవ్ తెలిపారు

అడ్‌హాక్ కమిటీ జాబితాలో తొలగింపబడ్డ 80 పేరుకు పలో పదిపేర్లు దేశీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యాదవ్‌కు వంపారంట వేడుక్కడికి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావుతో ఆ జాబితా గురించి యాదవ్ చర్చిస్తారు ఆ తర్వాత కాని పేర్లను ప్రకటించ తాసికి వీలుండదని తెలుస్తున్నది

ఢాకా పరిసరాల్లో 300 మంది హత్య

పాక్ సైనికుల చర్య

ఢాకా నవంబర్ 30 (యు ఎన్ ఐ)

ఢాకా పరిసరాలలో పాక్ సైనికులు అనేక గ్రామాలను తుడిచి పెట్టి సుమారు 300 మందిని చంపివేసారు

పాక్ సైనికులు అనేక పూరిళ్లను దగ్ధంచేసినట్లు అసోసియేటెడ్ ప్రెస్ ఫొటోగ్రాఫరు ఒకరు చెప్పారు

గ్రామస్థులు పాక్ సైనికుల ఈ ఇండ్లను ధ్వంసం చేసారని ప్రాణాలతో తప్పించుకున్న గ్రామస్థులు తెలియ జేసారు

ఢాకా నగరానికి ఆగ్నేయంగా పీటర్ పరిధిలో దక్షిణ ప్రాంతాలలో ఏర్పాటు చేయడానికి పాక్ సైనికులు ఈ చర్యలు తీసుకొన్నట్లు తెలిసింది

వెనుకబడిన ప్రాంతాలు, బలహీనవర్గాల అభివృద్ధి సాధనే ప్రభుత్వ లక్ష్యం

అనుబంధ ఖర్చులపై చర్చకు సమాధానమిస్తూ మంత్రి వివరణ: అంచనాలకు సభ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ నవంబర్ 30

వెనుకబడినవర్గాల ప్రజలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధనయే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఆర్థికమంత్రి శ్రీ అనగాని భగవంతరావు ప్రకటించారు అయితే ఏది వెనుకబడినవాంతమో ఎంత వరకు వెనుకబడిన ప్రాంతమో నిర్ణయించడానికి తలాతాను ప్రాతిపదికగా తీసుకోవలసినదీ ఏలాగు తీసుకోవలసినదీ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు

ఏదివైనా రాష్ట్ర నిధులను సంరక్షించుకొని తీరవలసిందేనని ఆర్థికమంత్రి అన్నారు

విధానసభలో నేడు అనుబంధ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి పైవిధంగా అన్నారు కోత తీర్మానాలన్నిటిని తిరస్కరించి నవి ఆమోదించి పద్దులను ఆమోదించినది

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గాతి లక్ష్మన్న అంతకు ముందర పార్టీసిస్ మంత్రుల నాలుగవ జాబితా త్వరలో ప్రకటిస్తానని, పెద్ద మనుషుల ఒప్పందం మేరకు ఆంధ్రప్రాంత వారికి కలిగిన వలసిన్నమంత్రి పదవుల ఆశిస్తున్నానని అన్నారు

మంత్రిగానీ ముఖ్యమంత్రిగానీ అనేది అర్థాకు మాత్రమే గాక మొత్తం రాష్ట్రానికి కేంద్రం కాకుగా పరిగణించాలన్న భావనమ ఒప్పుకోనని శ్రీ గాతులక్ష్మన్న అన్నారు

కాత మంత్రి వర్గం ఏర్పడినందువల్ల తెలంగాణా నవన్న పోస్టాంగ కాలేదనీ కొందరు ప్రజాసమితి నాయకులకు వంతి పదవులిచ్చినంత మాత్రాన తెలంగాణా యువకులను ప్రజలను సంతృప్తి పర్చజాలరని అన్నారు తెలంగాణా ప్రాంతానికి న్యాయంచేసినా పని చెప్పి అంధ్రప్రాంతానికి అన్యాయం చేస్తునా రని అయన విర్రాడు చేసారు అదాయము, అభివృద్ధి

(మిగతా 2వ పేజీలో)

కోరం గంటకు స్వస్తి: ఉపసభాపతి హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ నవంబర్ 30

శాసనసభ సోమవారంనాడు ప్రశ్నోత్తరాల సందర్భంలో కోరం లేకపోయినట్లయితే గంట మ్రోగించడమనే సదను వాయిదా వేయవలసి వస్తుందని డిప్యూటీ స్పీకరు శ్రీ జానారెడ్డినాయక్ విధాన సభలో నేడు సభ్యులను హెచ్చరించారు

సమావేశాలు ప్రారంభమైన తర్వాత సంబంధిత మంత్రులు లేకుండా ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం గురించి ఆయన విచారం వ్యక్తం చేసారు అయితే ప్రధాని హిల్ లూ రెండు సూచనలను త్రోసిపుచ్చారు

ఇద్దరు ఎం. పి ల ఇళ్ల సోదాపై రాజ్యసభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 30 (పి టి ఐ)

గుప్తధనాన్ని లేక ఆదాయం పన్ను మదింపు చేయడానికి సంబంధించిన పత్రాలను దాచిపెంచారనే అనుమానంపై ఆంధ్రప్రదేశ్‌లో ఇద్దరు పార్లమెంటు సభ్యుల ఇండ్లలో సిబి ఐ మువ్వురి నాలుగు మంది ఇండ్లను ఆదాయం పన్ను అధికారులు సోదా చేశారు

సర్దార్ గుర్నాదాసింగ్‌తోపాటు మరి కొందరు రాజ్యసభలో చేసిన ప్రశ్నకు ఆర్థికమంత్రి వై. బి చవాన్ వారి మూలకంగా సమాధానమిస్తూ గుప్తధనాన్ని స్వాధీనం చేసుకున్న కేసులో ఆదాయపన్ను అధికారులు దర్యాప్తు చేస్తున్నారని ఇతర కేసులలో పార్టీల అకౌంటును వ్రాతలను పరిశీలించుకున్నారని తెలిపారు

ఆదాయపన్ను అధికారులు సోదా జరిపిన పార్టీలలో పార్లమెంటు సభ్యులు కె యల్ యస్ ప్రసాద్ మధి సుందర్నాథ్ ఉన్నారు పిల్లి సుందర్నాథ్ ఇంటిలో 281003 రూపాయల కరెన్సీ నోటు, 18 అమెరికన్ డాలరు, 501 ఆస్ట్రేలియన్ డాలరు లభించాయి

చైనాలో లిన్‌పియావో అధికారం అంతమైన సూచన

పెకింగ్, నవంబర్ 30 (రాయిటర్)

అల్బేనియా విమోచన దినోత్సవ సందర్భంగా అల్బేనియా కమ్యూనిస్టుపార్టీ అధినేత ఎన్వర్ హోక్షాతో సందేశాలు పంపిన చైనా నాయకులలో లిన్‌పియావో పేరును తొలగించారు

చైనాలో లిన్‌పియావో అధికారం పతనమైనదన్న విషయంలో మిగిలిన్న సందేహాలు దీనితో పూర్తిగా తొలగిపోయాయి

పీపుల్స్‌డైరీ పదుంచిన ఈ సందేశంలో చైనా అధినేత చైర్మన్ మావో, సిసియర్ ప్రెసిడెంట్ చైర్మన్ టుంగ్-పింగ్ ప్రధాని చౌ-ఎన్-లైల పేరు ఉన్నాయి

గత సంవత్సరం పంపిన సందేశంలో మావో లిన్‌పియావో చౌ-ఎన్-లైల పేరు ఉన్నాయి

ఈ సారి సందేశంలో లిన్-పియావో పేరు లేకపోవడానికి పరిశీలకులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు

చైనాలో మావో తరువాత స్థానంనుండి లిన్‌పియావో తొలగించబడినారని దీనివల్ల నిశ్చయమవుతున్నదని వారు భావిస్తున్నారు

అఖ్నూర్ సమీపంలో పాక్ గ్రామాలనుండి ప్రజల తరలింపు

సరిహద్దులు అతిక్రమించిన శాబర్ జెట్ల తరిమివేత: సిల్హెట్ జిల్లాలో తీవ్ర పోరాటం

జమ్మూ, నవంబర్ 30 (పి టి ఐ)

అఖ్నూర్‌రంగానికి దగ్గరగాఉన్న పాకిస్తానీ గ్రామాలను ప్రజలు ఖాళీచేసినట్టు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది

జాంగ్, రాంపురా దేరా లూనీ పుర్రియా గ్రామాలు ఉపేక్షగా నిర్జనంగా కనిపిస్తున్నాయి

జమ్మూకు ఎదురుగాఉండి ఇదివరలో ఎన్నడూ జాగీ చేయబడిన గ్రామాలు ఇవే

పైగా పేట ప్రక్కలో పక్షాను తరలింపడం గత మూడు రోజులుగా జరుగుతున్నది పాకిస్తాన్ సరిహద్దు అగ్రశ్రేణిలో పాకిస్తాన్ సైనికులకు తోడు ఒక పెటూన్ సంఖ్యలో రజాకార్లుకూడా ఉన్నట్టు తెలుస్తున్నది

విమానాల అతిక్రమణ

పాకిస్తాన్ శాబర్‌జెట్ విమానాలు నేడు పశ్చిమబంగాలోని రెండు సెక్టార్లలో మన ప్రాంతంలోకి వచ్చి వెంటనే వెనుతిరిగి వెళ్లిపోయాయి

మన "నాట్" విమానాలు ఎదుర్కోవడంవల్ల మన సైనికులు విమాన విధ్వంసకర శతఘ్నులు కాల్చాలు జరపడంవల్ల పాకిస్తానీ విమానాలు వెగంగా తమ ప్రాంతంలోకి పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలోకి వెళ్లిపోయాయి

మొదట ఉదయం 11-50 గంటలకు రాజౌరి సెక్టారులో రెండు పాక్ శాబర్ జెట్లు అత్యక్రమణ జరిపాయి "నాట్" విమానాలు ఆకాశంలోకి ఎగసి ఎదుర్కొనడానికి సిద్ధపడగానే పాక్ ప్రాంతంలోకి అవి పారిపోయాయి

40 నిముషాల తర్వాత మరో శాబర్ జెట్ విమానం "కథువా" ప్రాంతంలోకి రాగానే మన సైనికులు విమానవిధ్వంసకర శతఘ్నుల ప్రయోగంతో వెంటనే శాబర్ జెట్ వెనుతిరిగి వెళ్లిపోయింది

రావీనదికి ఉత్తరంగా కనువాలా దేరాబాబానాక్ గ్రామాలవద్ద రెండు పాకిస్తానీ మెరేజ్ విమానాలు నిన్న సాయంత్రం మన ప్రాంతాన్ని అత్యక్రమించగా దళాలు నేడు అడ్డుకోకుండా వర్షంలోనికి

సిల్హెట్‌లో పోరాటం

మష్కదీనగర్ జిల్లాలోని సిల్హెట్ జిల్లాలో పాకిస్తానీ సైనికులకు బంగ్లా ముక్తి దళాలకు మధ్య తీవ్రపోరాటం జరుగుతున్నది

విముక్తిదళాల సిల్హెట్ పట్టణం పై పెరిగామిస్తున్నట్టు విముక్తిదళాల అధికారి ఒకరు పోరాటం జరుగుతున్న రంగంలో ఒకటోట పత్రికావ్యవసాయదారులకు చెప్పారు

రాధానగర్‌కు పడు కిలో మీటర్దూరంలోని గోయుమాట్ సైనిక కేంద్రంపై విముక్తిదళాలు దాడిచేయగా పాకిస్తానీ సైనికులు అక్కడ నుండి పారిపోతున్నారు. తీవ్రపోరాటం అనంతరం విముక్తిసైన్యాలు రాధానగర్‌నుఆక్రమించుకున్నాయి

ఈ పోరాటంలో పాకిస్తాన్ సైన్యాలకు తీవ్రనష్టం సంభవించింది కొందరుపాక్ సైనికులను కిడ్నాప్ చేసారు

పైమెన్‌సింగ్ సెక్టారులో ఏ ముక్తిదళాలు కిషోర్‌పూర్ పోలీసుపై దాడి చేశాయి సిల్హెట్ పట్టణానికి 16కి.మీ

(మిగతా 2వ పేజీలో)

పాకిస్తాన్‌కు టర్కీ ఆయుధసంపత్తి

రావల్పిండి, నవంబర్ 30 (రాయిటర్)

పాకిస్తాన్ దేశానికి వస్తువులు పంపిన అవధిలో తమదేశం అండగా నిలుస్తుందని టర్కీ విదేశాంగ మంత్రి ఉస్మాన్ నిన్న రాత్రి ఇక్కడి అరిగిన ఒక విందు సందర్భంలో అన్నారు

సరిహద్దులలో సమతి పరిశీలకుల మోహరింపుకు సానుకూలమే

ఉథాంట్ ఐదు అగ్రరాజ్యాల ప్రతినిధులతో సంప్రతించే అవకాశం

న్యూయార్క్ నవంబర్ 30 (రాయిటర్)

భారత తూర్పుబెంగాల్ సరిహద్దులలో తమవైపు సమితి పరిశీలకులను ఉంచాలని పసిడెంట్ యాహ్యాఖాన్ చేసిన అభ్యర్థన పై భద్రతామండలి సభ్యత్వదేశాలతో సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ సంప్రతించనున్నారని తెలుస్తున్నది

యాహ్యాఖాన్ అభ్యర్థనను ఉథాంట్ ఐదు అగ్రరాజ్యాల ప్రతినిధులతో సంప్రతించు తారని ఇతే పాకిస్తాన్ లేక భారతదేశం కోరనిది భద్రతామండలిని సమావేశపరచడం జరుగబోదని దౌత్యవర్గాల సూచించుతున్నాయి

పాకిస్తాన్ అధ్యక్షుని అభ్యర్థనను అధివారం రాత్రి టెలిఫోన్ ద్వారా సమితి అధ్యక్షుడికి అందచేశారు నిన్న దాని భావనను ఉథాంట్‌కు అందచేయడం జరిగింది ఉథాంట్ యాహ్యాఖాన్ ప్రతిపాదనపై ఇంకా ఏటి వ్యాఖ్య చేయలేదు

సమితి సయమావధిని అనుసరించి భారత తూర్పుబెంగాల్ సరిహద్దుల వెంట సమితి పరిశీలకులను మోహరించే ఉంటే అవకాశాలపై సమితి పరిశీలకులను నియోగించడానికిముందు కొన్ని దర్యాప్తులను తీసుకొనవలసి వుంటుందని ముందుగా భద్రతామండలి ఈసంబంధంగా నిర్ణయిస్తే తీసుకొనాలని సమితి ప్రతినిధి ఒకరు తెలిపారు ఉథాంట్‌తో సమర సేనసమావేశం

సమితిలోని భారతరాయబార నివాసి సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో వేరు సలుబది నిముషాలు సంప్రతించారు భారత పాకిస్తాన్ సరిహద్దులలోని పరిస్థితిని ఆయన వివరించారు అమ్మునవది మూడువారాల క్రితంలో ఉండవిన్న ఉథాంట్ తమ కార్యాలయానికి నేడు హాజరయినారు సమావేశంతో జరిపిన సమావేశంలో ఉథాంట్ కొత్త ప్రతిపాదనలు ఏమీచేయలేదని తెలుస్తున్నది

భద్రతామండలిలో శాశ్వతసభ్యత్వం లేనిరాజ్యాలు కొన్ని భద్రతామండలి భారత పాకిస్తాన్ దేశాలకు సరిహద్దు సమస్యలను తీవ్రతరం చేయరాదని విజ్ఞప్తి చేయాలని సూచన చేయగా భద్రతామండలిలోని మిగిలి సభ్యత్వ దేశాలకు ఆ ప్రతిపాదన నచ్చలేదని తెలుస్తున్నది

ఈ నెల భద్రతామండలి అధ్యక్షత స్థానంలో ఉన్నవారు పండితముందు ఉన్న ఇతర అంశాలను సభ్యత్వ దేశాలతో చర్చించారు కాని భారత ఉపఖండం పరిస్థితిని గురించి ఆయన సంప్రతించలేదని సమితి ప్రతినిధి ఒకరు స్పష్టం చేశారు

సమితిలోని పాకిస్తాన్ రాయబారి జనరల్ పాకిస్తాన్ సమితి కార్యదర్శి ఉథాంట్ యాహ్యాఖాన్ సందేశాన్ని పంపినట్టు ప్రతికా ప్రతినిధులకు తెలిపారు భారత పాకిస్తాన్ సరిహద్దు పరిస్థితిని చర్చించడానికి భద్రతామండలి సమావేశాన్ని తమదేశం అంగీకరించనట్లు కోరలేదు తూర్పు బెంగాల్ సరిహద్దు వెంట తమవైపు సమితి పరిశీలకులను ఉంచాలని పాకిస్తాన్ కోరినదని ఆయన చెప్పారు

భారత ఉపఖండం పరిస్థితిపై అమెరికా వైఖరి

వాషింగ్టన్:- భారతఉపఖండంలో పెర్పడిన ఉద్రిక్తతిని దౌత్యస్థాయిలో కృషి చేయడం ద్వారా వ్రశాంతి పరచవలసి ఉంటుందని అమెరికా అభిప్రాయపడుతున్నది

అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భద్రతామండలి ఈ వ్యవహారంలో తొట్టెల్చిచ్చిన కొలవలసిన వివయమే తన ప్రతిత్వం ఎట్టినిద్రయాన్ని తీసుకొనలేదనీ శాంతి పాకిస్తాన్ చేతనం ఎదర్కొనే సమస్యల పరిష్కారానికి దౌత్యస్థాయిలో కృషిచేయడమే తగినదని వారికెప్పటి తెలిపారు సోవియట్ యూనియన్‌కూడా ఇదే అభిప్రాయాన్నే కలిగి ఉన్నదని ఆయన అన్నారు

కుజుని ఉపగ్రహ ఛాయాచిత్రం

పాసడేనా (కాలిఫోర్నియా) నవంబర్ 30 (యు. పి ఐ)

కుజ గ్రహానికి చేరిన రెండు ఉపగ్రహాలలో ఒకటైన 'మారినర్' పోలోను మారినర్-9 నిన్న దూమికి ప్రసారం చేసినది

నిత్యావసర వస్తువుల ఉత్పత్తి పెరుగుదలకు సత్వర చర్యలు

కాంగ్రెస్ కార్యవర్గానికి ప్రధానాచార్య మంత్రి సూచనలు

న్యూఢిల్లీ, నవంబరు 30 (పి టి ఐ)

ఆహారధాన్యాలు ముతకగుడ్డ, చక్కెర, వంటనూనెలు, కిరోసిన్ మొదలైన వస్తువుల ఉత్పత్తి పెంచాలని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గానికి సూచించారు

శ్రీ సుబ్రహ్మణ్యం చేసిన సుదీర్ఘ సూచనల పరిశీలనకు కొంతగడువు కావాలని పలువురు సభ్యులు కోరారు

డిసెంబర్ 27వ తేదీన జరిగే సమావేశంలో ఈ సూచనలపై వివరంగా చర్చిస్తారు

కార్యవర్గ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ ఆర్థిక పరిస్థితిపై తయారు చేసిన నోట్‌ను డిసెంబర్ 17 వ తేదీన జరిగే సమావేశంలో చర్చిస్తారు

మరోకాస్మాస్ ఉపగ్రహ ప్రయోగం

మాస్కో నవంబర్ 30 (ఎపి)

సోవియట్ యూనియన్ నిన్న మరో కాస్మాస్ ఉపగ్రహాన్ని ప్రయోగించినట్టు టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించినది

రాధానగర్ ముక్తివాహిని స్వాధీనం

జాదవపూర్ (బంగ్లాదేశ్), నవంబర్ 30 (యు ఎన్ ఐ, పి టి ఐ)

ఉత్తర బంగ్లాదేశ్‌లోని రాధానగర్‌ను ముక్తివాహిని నేడు స్వాధీనం చేసుకున్నదని ఇండియా జిల్లాలోని మెహర్‌పూర్, నాటోరా నుండి పాకిస్తాన్ సైనికులను తరిమి కొట్టారు మిల్కిమా గ్రామాన్ని స్వాధీనపరచుకున్నారు.

సిల్హెట్ జిల్లాలోని తింగాలల్లా గ్రామాన్ని కూడా ముక్తివాహిని గెరిల్లాలు ఆక్రమించుకున్నారు. సర్మానదివద్ద బ్రాగా బజార్‌ను కూడా వీరు ఆక్రమించుకున్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. గెరిలాలు దరన ట్రెల్వే స్టేషనును కూడా ఆక్రమించుకొన్నారు

దినాజ్‌పూర్ జిల్లాలోని పంచగఢ్‌నుండి తమ సేనలు విరమించుకున్నట్టు నేడు రేడియో పాకిస్తాన్ అంగీకరించినది

పాక్ దుష్ప్రచారం ఖండన

బంగ్లాదేశ్ సరిహద్దులో పదిగడ్డివద్ద 200 పరాతా రెజిమెంటు సైనికులు పట్టుపడ్డట్టు పాకిస్తాన్ అబద్ధపు ప్రచారాన్ని మన ప్రతినిధి నేడు ఖండించారు ఈ అరెస్టయిన వారిలో ఒక 'సింగ్' ఉన్నట్టు పాక్ ప్రచారం పేర్కొన్నది పరాతా రెజిమెంట్‌లో 'సింగ్' అనే పేరుగల వారుండరనేది జగద్విదిత

రవాణా నౌకల స్వాధీనం

ముందు జాగ్రత్త చర్యగా రవాణా నౌకలన్నింటిని అదుపునుంచారని నౌకాశ్రయ అధికారులు ప్రకటించారు. కొలంబోలో తెలియవచ్చినది

ఈ రాకపోకలను గురించి నౌకలన్నీ నౌకాశ్రయాధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుండాలి

పాక్ ఉత్తర సరిహద్దుల మూసివేత

విదేశీ రాయబారులకు ఎప్పటికప్పుడు పాకిస్తాన్ ఉత్తర ప్రాంతాలను మూసివేసినట్లు పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం ప్రకటించినది. పాకిస్తాన్ పౌరులు భారతదేశానికి తరలి పోకుండా కూడా అరికట్టు చేశారు. అయితే ఇందుకు కారణాలు తెలుపలేదు

రామన్‌వెల్త్ నుండి పాక్ బహిష్కరణపై బ్రిటిష్ పార్లమెంట్‌లో విజ్ఞప్తి

లండన్ నవంబర్ 30 (రాయిటర్)

బంగ్లాదేశ్‌ను తమదిగా గుర్తించాలని పాకిస్తాన్‌ను కామన్వెల్త్‌నుండి బహిష్కరించాలని బ్రిటిష్ పార్లమెంట్‌లో నేడు విజ్ఞప్తి చేసారు అయితే ప్రధాని హీత్ ఈ రెండు సూచనలను త్రోసిపుచ్చారు

సిల్హెట్‌లో పోరాటం

మష్కదీనగర్ బంగ్లాదేశ్‌లోని సిల్హెట్ జిల్లాలో పాకిస్తానీ సైనికులకు బంగ్లా ముక్తి దళాలకు మధ్య తీవ్రపోరాటం జరుగుతున్నది

విముక్తిదళాల సిల్హెట్ పట్టణం పై పెరిగామిస్తున్నట్టు విముక్తిదళాల అధికారి ఒకరు పోరాటం జరుగుతున్న రంగంలో ఒకటోట పత్రికావ్యవసాయదారులకు చెప్పారు

రాధానగర్‌కు పడు కిలో మీటర్దూరంలోని గోయుమాట్ సైనిక కేంద్రంపై విముక్తిదళాలు దాడిచేయగా పాకిస్తానీ సైనికులు అక్కడ నుండి పారిపోతున్నారు. తీవ్రపోరాటం అనంతరం విముక్తిసైన్యాలు రాధానగర్‌నుఆక్రమించుకున్నాయి

ఈ పోరాటంలో పాకిస్తాన్ సైన్యాలకు తీవ్రనష్టం సంభవించింది కొందరుపాక్ సైనికులను కిడ్నాప్‌లుగా పెట్టుకున్నారు

పైమెన్‌సింగ్ సెక్టారులో ఏ ముక్తిదళాలు కిషోర్‌పూర్ పోలీసుపై దాడి చేశాయి సిల్హెట్ పట్టణానికి 16కి.మీ

(మిగతా 2వ పేజీలో)

బోధనాభాష ఎంపికలో విద్యార్థులకు స్వేచ్ఛపై విధానపరిషత్తు విపర్యాస

తెలుగును నిర్బంధ బోధనా భాషచెయ్యాలని రాఘవాచారి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ నవంబర్ 30

ఏ భాషలో విద్యాభ్యాసం చెయ్యాలో ఎంచుకునే స్వేచ్ఛను విద్యార్థులకే వదలి వేయడాన్ని నేడు శ్రీ వి వి రావాచారి తీవ్రంగా విమర్శించారు

అనుబంధ పద్దులపై విధానపరిషత్తులో జరిగిన చర్చలో పాల్గొంటూ 'తెలుగు బోధనాభాష' నిర్బంధంగా అమలుపరాలని స్థానిక విద్యార్థులకు జరిగే ఎంట్రెన్సు పోటీ పరీక్షలను కూడా తెలుగులోనే నిర్వహించాలని అధ్యక్షులవారు పాలనాపరిపాలనను గురించిన రక్షణ అర్థం లేనిదంటూ అంతర్జాతీయ పాలనాపరిక వదాలను వాడుకుంటే నష్టమేమీ లేదన్నారు తెలుగు బోధనా భాషగా మార్చినందువల్ల కలిగే వదడాలమాల విషయంలో విద్యార్థుల పన్న సందేహాలను నివృత్తి చేయాలని అయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు గత మూడు మాసాలుగా పరిపాలనా వ్యవస్థ సంధి పోయినదని కూడా ఆయన విమర్శించారు

వ్యవసాయ పారిశ్రామిక అవసరాలకు తగినట్టు నీటి సరఫరా జరుగుతుందని ఆయన చెప్పారు

ప్రజల అవసరాలను తీర్చి వారి నుండి సర్టిఫికేట్ పొందడమే తమ ప్రభుత్వపక్షమని శ్రీ నరసింహారావు అన్నారు

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి శ్రీ కె ఎస్ నారాయణ ప్రసంగించారు సోమనాథ ఈశ్వరరావు వందన సమర్పణ చేసారు.

నగరానికి నాగార్జునసాగర్ నుండి నీటి సరఫరా

సికిందరాబాద్ సన్మానసభలో పి. వి. వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 30

మంచినీటి కొరత పరిస్థితిని తీర్చడానికై నాగార్జునసాగర్ జలాలను నగరానికి తీసుకువచ్చే ప్రతిపాదన రాష్ట్రప్రభుత్వం పరిశీలనలో ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు చెప్పారు

సికిందరాబాద్‌లోని పెర్సీస్ హోటల్‌లో శ్రీ కె యస్ నారాయణ నాయకత్వాన ఏర్పాటైన సన్మానసభలో ప్రసంగిస్తూ సాగర్ కాలువను తగ్గువదేశంలో తంబిడిని మళ్ళించడానికి ఉద్దేశించబడిన ప్రతికానికి ఏకోట్ల రూపాయలు కర్చవుతుందని శ్రీ నరసింహారావు చెప్పారు

నగరంలో పారిశ్రామిక అవసరాలకు మంచినీటి అవసరాలకు తగినంతనీరు సరఫరా జాగిందని ఆయన చెప్పారు.

వారి అవసరాలను తీర్చి వారి నుండి సర్టిఫికేట్ పొందడమే తమ ప్రభుత్వలక్ష్యమని శ్రీ నరసింహారావు అన్నారు

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి శ్రీ కె ఎస్ నారాయణ ప్రసంగించారు సోమనాథ ఈశ్వరరావు వందన సమర్పణ చేసారు.

ఢాకాలో సమ్మె

ఢాకా నవంబర్ 30 (యు పి ఐ)

బంగ్లాదేశానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ సైనికదాడులు నిన్న ఢాకాలో సమ్మె జరిపారు దుకాణాలు, కార్యాలయాలు మూసివేయబడి రోడ్లలో వాహనాలు నడవకుండా చేసారు

ADMISSION-NOTICE-FOR
AERONAUTICAL

ENGINEERING
Recognised by Govt. of India, A.P. & Union States as Equ. to B.E. DEGREE.
ADMISSIONS ARE GOING ON FOR LIMITED SEATS & WILL REMAIN UPTO DEC. 8, 1971, (IF SEATS ARE AVAILABLE) BOYS & GIRLS: EMPLOYED & UNEMPLOYED, BY POST & PERSON.
ADMISSION QUALIFICATIONS
S.S.C. or MATRIC with any Subjects.
COLLEGE ALSO OFFERS TRAINING FOR:
GRADUATESHIP (B.E.): A.M.I.E., Studentship Sec. 'A' & 'B' in Civil, Elect., Mech., Chemical, Mining, Telecommunications (ITE) Sec. 'A' & 'B', Electronics & Radio, Production Engg. (U.K.). (All above Courses are recognised by Govt. of India & A.P. & UPSC as Equ. to B.E. Degree in Engg.)
GRADUATESHIP: Automobile Engg. (AMIAE), A.M.I.M.I. (India) (Best course for failed Matriculates) This College is the only approve- Examination Centre.
STATE BOARD OF TECHNICAL EDUCATION, A.P. Diplomas: L.C.E., L.M.E., L.E.E., City & Guilds (London), C.G.I.A., Elect. & Radio T.V. Govt. of India Radio Officers Course (COP) & Diploma in Air-conditioning & Refrigeration.
POSTAL TRAINING IS ALSO OFFERED FOR ALL ABOVE COURSES
FACILITIES OFFERED:— Regular/Morning/Evening classes for Unemployed, Employed & Shiftwise students, workshop training, Library, Limited

పంచాంగం

బుధవారం, డిసెంబర్ 1

స్వస్తిశ్రీ చాంద్రమాన విరోధికృత్ నామ సంవత్సర మార్గశిర శుక్ల చతుర్దశి సౌమ్యవాసరం గం 4-24 నిముల వరకు తదుపరి పౌర్ణమి కృత్తిక రాత్రి గం. 8-52 నిముల వరకు తర్వాత రోహిణి వర్జ్యం సాయంత్రం గం. 4-47 నిముల నుండి గం. 6-18 నిముల వరకు.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ సంబంధములకూ స్వీకృతులేవనకూ, క్రీడారంగ సంబంధవిషయములకూ, గృహనవనీతియందు మార్పులకూ, బంధుమిత్రులనుండి సహాయం పొందుటకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయముల వ్యాపారసంబంధ విషయములకు సంగీత పాఠక, కళలనిర్మాణ రంగసంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకు స్వీకృతులేవనకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపార రంగం- పెండ బంగారములు, సొరుగు, పేర్ల ధర పెరుగును నూనెలు, నూనెగింజలు, ప్రతి బుధవారం యదాతథముగా నుండును.

ఆంధ్రభూమి

బుధవారం, 1 డిసెంబర్ 1971

ఆర్థిక రంగంలో 'ఆటవిడుపు' విధానాలు

అదనపు ఖర్చులు వచ్చివడితే రుణాల పాలై, రకరకాల బాధలనూ, దైన్య పరిస్థితులనూ అనుభవించడం మినహా, ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు బడుగు వర్గాలకు లేవు;- సంపన్నులకు అనేక మార్గాలున్నాయి:- వర్తక, వాణిజ్య, పారిశ్రామిక వర్గాలవారు తాము విక్రయించే, ఉత్పత్తి చేసే, వస్తువుల ఖరీదులు పెంచేస్తారు;- వ్యయాన్ని మించిన ఆదాయాన్ని సంపాదిస్తారు.- రెండింటి మధ్య నున్న వ్యత్యాసాన్నే "లాభాలు" అంటారు.

ప్రభుత్వాలనుసరించే ఆర్థిక విధానం పైవాటన్నింటికంటె భిన్నమైనది.- బడ్జెటు పద్ధతులే వేరు:- సవాలక్ష పద్దులూ, శీర్షికలూ ఉంటాయి;- వెరసి అవన్నీ మహాపద్మవ్యూహం వంటివి.- ఆదాయాన్ని మించిన ఖర్చు ఎంతచేసినా ఫరవాలేదు;- "లోటు" బడ్జెటు అనేస్తారు;- లోటు తీర్చనక్కరలేదు;- ప్రభుత్వాలు అనవరతం రుణాలు సేకరిస్తూనే ఉంటాయి;- వనరులు యింకా అధికంగా కావలంటే పన్నులు పెంచుతాయి;- వర్తక వాణిజ్య రంగాలవారి పైన సుంకాలు హెచ్చిస్తే, వాళ్ళు ప్రజలనుండి వసూలుచేసి ప్రభుత్వానికి సమర్పిస్తారు;- పూర్తిగా కాదు.- కొంతభాగం పన్నులు చెల్లించకుండా "ఎగనామం" పెట్టి, "బ్లాక్" ధనాన్ని కూడబెడతారు.

మన రాష్ట్ర ప్రభుత్వానికి వనరులు ఇతోధికంగా ఆర్జించవలసిన అవసరం అర్జంటుగా వచ్చిపడింది;- కొత్త పన్నులు సృష్టించడానికి బదులు, ప్రస్తుతం అమలులో ఉన్నవాటిలో రెండింటిని స్వల్పంగా పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించింది;- వినోదం పన్ను టికెట్టుకు పది పైసలు పెంచుతున్నది;- బిల్లును విధానసభ ఆమోదించింది;- అది శాసనమై, యీ నెల 10వ తేదీ నుండి అమలులోకి రాబోతున్నది.- అది ఒక హెచ్చింపు

మోటార్ కార్లు, మోటార్ సైకిళ్ళవంటి వాహనాలు చెల్లించే పన్ను రూపాయికి 10 పైసలు పెంచడానికి బిల్లు రూపొందించారు;- అది రెండవ హెచ్చింపు.

ఇప్పటికే దారుణ సుంకాల బాధతో క్రుంగిపోతున్న ప్రజల్ని యింకా వేధించడం నిజంగా క్రూరం;- అంతవరకూ అభిప్రాయ భేదాలకు తావులేదు: ఏవైనా సరే పన్నులు ఇంక హెచ్చించరాదని సిద్ధాంతపరంగా వ్యతిరేకించవలసినదే

పన్నులు విధించక తప్పని అసాధారణ పరిస్థితులు వచ్చాయనే ప్రభుత్వంవాదాన్ని అంగీకరిస్తే, ఎక్కువచేసిన రెండు పన్నులనూ తీవ్రంగా విమర్శించడానికి అంతగా వీలులేదు;- వినోదం పన్ను క్రమానుగతంగా పెరుగుతూ వస్తున్నది.- రకరకాల వినోద ప్రదర్శనలున్నాయిగానీ, అన్నింటిలోకీ బహుళజనంటిది ఒకే ఒక టుంది—సినిమా.- ధనవంతులూ, సామాన్యులూ, మగువలూ మొగవారూ, బాలబాలికలూ, అందరినీ సమానంగా ఆకర్షించే భారీ వినోద పరిశ్రమ సినిమా ఒక్కటే;- కుల, మత ప్రాంతీయ విభేదాలు లేకుండా అందరూ ఎగబడతారు

నేటి సమాజంలో, సామాన్యుడికి అందుబాటులో ఉన్న వినోదం సినిమా ఒక్కటే కనుక, సినిమా టికెట్టు ఖరీదులు ఇప్పటికే అధికంగా ఉన్నాయి కాబట్టి, సామాన్యుడిని యింకా వేధించడం అన్యాయమనే వాదన ఒక విధంగా చూస్తే సమంజసమైనదే:- కాని, సూక్ష్మంగా పరిశీలిస్తే వ్యతిరేకించడం అనవసరమని నిష్పాక్షికులంగీకరించాలి;- సామాన్యులలో కూడా సినిమా వ్యామోహం విపరీతంగా పెరిగింది;- అతిముఖ్యమైన అవసరాలు కూడా మానుకుని, సినిమాలు చూసేవారి సంఖ్య బహుళం:- హాలుదగ్గిర, నిర్ణీతధరకు టికెటు దొరక్కపోతే, ఎక్కువ సొమ్ము చెల్లించి "బ్లాకు"లో ఎగబడి కొనేస్తారుగాని, విడిచిపెట్టరు;- అలాంటివాళ్ళు పది పైసలు అదనంగా చెల్లిస్తే మించిపోయింది లేదు - సిద్ధాంతరీత్యా ప్రభుత్వాన్ని విమర్శిస్తారుగాని, ఎక్కువ డబ్బు సంతోషంగా ఖర్చుపెడతారు:- వినోదాన్ని వ్యసనంగా మార్చుకున్న వారినుండి అమాత్రం వసూలు చేయవచ్చును:- సక్రమంగా సినిమా చూసేవారిని 10 పైసల పన్ను అంతగా బాధించనేరదు.

ఇతర వినోద కార్యక్రమాలు తక్కువగా ఉన్నాయి:- మొత్తంమీద అంతగా విమర్శించదగిన పన్ను కాదిది

మోటారు వాహనాలమీద పన్ను సామాన్యులకు సంబంధించినదీ కానేకాదు;- కొంచెం స్తోమత ఉన్నవారికే మోటారుకార్లూ, మోటారుసైకిళ్లూ ఉంటాయి:- రూపాయికి పది పైసల పెరుగుదలను వాళ్లు అవలీలగా భరించగలరు:- పబ్లిక్ రవాణా వాహనాలకు యీ పన్ను హెచ్చింపు వర్తించదు కనుక, బస్సు ఛార్జీలూ, టాక్సీఛార్జీలూ, ఆటోరిక్షాల ఛార్జీలూ, పెరిగే ప్రమాదం లేదు.

ప్రయివేటు వాహనాలమీద సుంకం హెచ్చింపు ద్వారా ప్రభుత్వానికి చేకూరే అదనపు వనరులు స్వల్పంగా ఉంటాయి:- కామధేనువు వంటిది సినిమా ఒక్కటే:- మొత్తం రాష్ట్రాన్ని తీసుకుంటే, ప్రతి రోజూ కొన్ని లక్షల మంది సినిమా ప్రేక్షకులుంటారు

పై రెండు సుంకాలూ, ఏమంత ఆక్షేపించదగినవికావు:- అయితే, రాష్ట్రప్రభుత్వం ఇంతటితో ఆగుతుందా?- పరికొన్ని కొత్త పన్నులు విధిస్తుందా:- వివరాలు తెలిసేవరకూ జనానికి మనస్సులో ఆందోళన తప్పదు.- యీ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ఒక పాలసీ ప్రకటన వెంటనే చేస్తే బాగుంటుంది.- యీ విధంగా సముపార్జించే నిధులను కాందిశీకుల పోషణార్థం కేంద్రానికి బట్వాడా చేస్తామంటున్నారు:- లభించబోయే ఆదాయాన్ని ముందుగానే "క్రెడిట్" పద్దులో తీసుకుని కేంద్రానికి సమర్పిస్తారా?- ఈ వ్యవహారానికి సంబంధించిన వివరణాత్మక నివేదికను శాసనసభకు సమర్పించాలని విధానసభ సభ్యుడు శ్రీ సి. వి. కె రావుగారు కోరారు:- ఆయన కోర్కెను రాష్ట్రప్రభుత్వం మన్నించాలి:- ప్రజాధనం ఎలా వినియోగపడుతున్నదో అందరికీ తెలియాలికదా:- పద్దులన్నీ కలిపేస్తే ప్రజలు చేయగలిగింది ఏదీ లేదు

సంపన్న వ్యవసాయదారులమీద ఏదో రూపేణా కొత్తపన్ను విధించాలనే ఆలోచన రాష్ట్రప్రభుత్వానికున్నదని ఆర్థిక మంత్రి శ్రీ భగవంతరావుగారు తెలియచేశారు:- యీ అంశాన్ని పరిశీలించడానికై ఒక కమిటీ నియమించాలన్నారు

ప్రభుత్వ చర్యలను గమనిస్తూంటే సూక్ష్మ వివరాలటుంచి, స్థూలంగా ఒక యథార్థం గోచరిస్తున్నది:- పన్నుల విధానానికి శాస్త్రీయమైన ఒక విధానం ఒక ప్రాతిపదిక. ముందుచూపు, ఆర్థిక రంగంలోని పరిణామాల అవగాహన. ఏదీ లేకుండా కేవలం ఎక్కడికక్కడ సర్దుబాట్లు చేసుకుంటూ, "ఆపద్ధర్మ" విధానాలవలంబిస్తూ, రాష్ట్రప్రభుత్వం కాలక్షేపం చేస్తున్నది;- ఇవాళ బాంగ్లా కాందిశీకుల సమస్య వచ్చింది;- కొన్ని సంవత్సరాల నుండీ రిజర్వ్ బ్యాంక్‌లో నడిపిస్తున్న ఓవర్ డ్రాఫ్ట్ ఖాతా సంగతేమిటి?- ఆర్థిక, ద్రవ్య రంగాలలో క్రమశిక్షణ పాటించలేదని స్పష్టంగా తెలుస్తున్నది:- ఇలాంటి అవ్యవస్థ ఎంతకాలం కొనసాగుతుంది?- అంచనాలను ఏడాది పొడుగునా సవరించడం పనరులు అధికంగా సేకరించవలసిన అగత్యం వచ్చిందంటూ, ఉండుండి సర్చార్జీలు పెంచడం, పన్నుల బకాయిలు ఎంత దారుణ స్థాయి చేరుకున్నా తీవ్ర చర్యలు తీసుకోవడానికి తటపటాయించడం - అన్నీ కలిసి ఆర్థిక సంక్షోభానికి దారితీస్తున్నాయి:- పన్నులు పెంచడంలో ప్రదర్శించే ఉత్సాహం ధరలు కంట్రోలు చేయడంలో కానరాదు:- ద్రవ్య రంగంలో అంతర్వాహినిగా ప్రవహిస్తున్న బ్లాక్ మార్కెట్ ధనాన్ని బయటకు రప్పించాలనే అభిలాష ప్రభుత్వానికి బొత్తిగా లేదు - ఆర్థికరంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్నది అరాచకత్వం:- నేటి అయోమయం సంపన్న వర్గాలకూ, ప్రభుత్వానికీ హాయిగా ఉన్నా, అంతిమ పరిణామాల సుడిగుండంలో చివరకు అందరూ యిరుక్కుంటారనే తిరుగులేని ప్రకృతి సత్యాన్ని ప్రభుత్వం ఉపేక్షిస్తున్నది.

ఆంధ్రలో ఎం.బి.బి.ఎస్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులకై గడువు

అవసరమైతే వారం రోజులు పెంచుతామని మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్ నవంబర్ 30

అవసరంఅయ్యే పక్షంలో ఆంధ్రప్రాంతంలో ఎం బి బి ఎస్. కోర్సు ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు పెట్టుకొనే గడువును వారం రోజులు పొడిగించవచ్చని నేడు విధాన సభలో ఆరోగ్యశాఖ మంత్రి జనాబాహ్ అలీ అన్సారీ తెలియచేశారు.

అభ్యర్థులకు దరఖాస్తు ఫారాలు నవంబర్ 25వ తేదీనే అందాయని అవసరమైన సర్టిఫికెట్లను తీసుకొని ఈ నెలాఖరులోగా దరఖాస్తులను అందజేయడానికి వాటికి స్వస్తి పలకాలని ఎన్ రామచంద్రారెడ్డి శాసనసభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి పై విధంగా తెలిపారు

కార్పొరేషన్ మాజీ కౌన్సిలర్ ఆశాదేవి మృతి

హైదరాబాద్, నవంబర్ 30 (ఎ ఎస్ ఎస్)

నగర మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కౌన్సిలర్ శ్రీమతి ఆశాదేవి నేడు మృతి చెందారు

గత 14 నెలలుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు ఆమెకు ఏడుగురు కుమార్తెలు ఇద్దరు కుమారులు, భర్త ఉన్నారు

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ మూసివేతపై అసెంబ్లీ సభ్యుల ఆందోళన

ఫ్యాక్టరీలో లే-ఆఫ్ తొలగించేందుకు వెంటనే చర్యలు గైకొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్ నవంబర్ 30

మచిలీపట్నంలోని ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ మూసివేతపై విధానసభలో అధికార కాంగ్రెస్ సభ్యులతో సహా అనేకమంది సభ్యుల ఆందోళన వెలిబుచ్చారు ఫ్యాక్టరీలో లే-ఆఫ్‌ను తొలగించడానికి వెంటనే చర్యలు గైకొనవలసిందిగా వారు ప్రభుత్వాన్ని కోరారు

ఈ ఫ్యాక్టరీని 1926లో ప్రారంభించారనీ, రాష్ట్రంలో ఇటువంటి కంపెనీ ఉద్యోగులే ఉన్నదని సభ్యులు పేర్కొన్నారు దీనిలో అధునాతన రకపు పరికరాలు తయారయినవనీ, కాని ఈ కంపెనీని కేంద్ర ప్రభుత్వం దేవపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రముపై వత్తిడి తేవాలనీ సభ్యులు అన్నారు ఫ్యాక్టరీని నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ప్రత్యామ్నాయ చర్యలు గైకొనాలనీ సభ్యులు కోరారు

శ్రీయుతులు బి నిరంజనరావు, (ఇండిపెండెంట్) పి లక్ష్మణరావు, ఎ శంకరరావు బుర్రి రామశేషయ్య శెట్టి, కె పోతేశ్వరరావు బి అబ్బయ్య, టి సత్యనారాయణరావు, (అధికార కాంగ్రెస్) పూల సుబ్బయ్య, జి శివయ్య, సి హెచ్ రాజేశ్వరరావు, కె.గోవిందరావు (మితవాది కమ్యూనిస్టు) ఎన్ రామచంద్రారెడ్డి (మార్క్సిస్టు) ఆర్ మహానందు (ఇండిపెండెంట్) ఈ విషయంపై సావధాన తీర్మానం ప్రవేశపెట్టారు

ఈ కంపెనీ రసాయన పరికరాలు ఉత్పత్తి చేస్తున్నందున కేంద్ర దీనిని తమదేనని చూస్తేందుకు రాష్ట్రప్రభుత్వం యత్నిస్తున్నదని పరిశ్రమల మంత్రి శ్రీ జె. చొక్కారావు పకటించారు

ఇటీవలనే దీనిమీద తాను కేంద్రరక్షణ పరికరాల ఉత్పత్తిశాఖామంత్రి పార్లమెంటు కాబినెట్ మంత్రి అర్థికమంత్రులతో మాట్లాడానని ఆయన తెలియచేశారు

దానిని చేపట్టే ప్రతిపాదన గాని లేక దీనికి ఆర్థిక సహాయం అందజేసే ప్రతిపాదన గాని, రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం దీనిని చేపట్టటం శాశ్వత పరిష్కారం కాదని ఆయన పేర్కొన్నారు

మేనేజ్‌మెంట్ ఈ నెల 19న లే-ఆఫ్ పకటించినదని తాను తెలియజేశారు లే-ఆఫ్‌ను తొలగించేలాచూసేందుకు విజయవాడ లేబర్ ఆఫీసర్ చర్యలు గైకొంటున్నారని ఆయన వివరించారు. ఇందుకోసం రాష్ట్రప్రభుత్వం కూడా చర్యలు గైకొంటుందని ఆయన అన్నారు

ఈ కంపెనీపై సుమారు 10వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని శ్రీ బి. నిరంజనరావు అంతకు ముందు తెలిపారు

కేంద్రం దీనిని చేపట్టేందుకు అనువుగా ఈ కంపెనీకి ఒక ఏజన్సీ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఏడాదిన్నర క్రితం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినదని శ్రీ పూల సుబ్బయ్య పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం అలాచేయడంలో విఫలమైనదని ఆయన అన్నారు

ఈ కంపెనీకి వచ్చిన 60 లక్షల రూపాయల మేరకు ఆర్డర్లను పంపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని శ్రీ కె రోశయ్యేశ్వరరావు సూచించారు. రాష్ట్రప్రభుత్వం దీనిని వెంటనే చేపట్టాలని ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ బానిలాల్ గోపాలకృష్ణయ్య అన్నారు

నిజామాబాదులో కవితాగోష్ఠి

నిజామాబాద్ నవంబర్ 30

నిజామాబాదు జిల్లా గ్రంథాలయ కేంద్ర సంస్థ ఇటీవల గ్రంథాలయ వారోత్సవాల సందర్భమున స్థానిక గ్రంథాలయ ప్రాంగణములో ఈ నెల 19వ తేదీన కవితాగోష్ఠి జరిగింది. ఆనాటి సభకు గిరిరాజ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ తన్నేటి పూర్ చంద్రరావు అధ్యక్షత వహించారు

సర్వశ్రీ రావినూతుల శ్రీనివాసరావు కె. వీరభద్రాచారి, మామిండ్ల రామగౌడు ఎ. సూర్యప్రకాశ్, బద్దూరి నరసింహం, సైదవరం రామలు, కుమారి శ్రీ పాదస్వాతి వేణు, గంగాధర్, సుధశ్రీ ఉమేశ్‌కుమార్, బి. తారకము, ప్రభృతులు స్వీయకవితలను పఠించారు గ్రంథాలయ కార్యదర్శి వందన సమర్పణముతో సభ ముగిసినది

గట్లనర్సింగాపురంలో కొత్త రాజరెడ్డి సన్మానం

హుజూరాబాద్, నవంబర్ 30

గట్ల నర్సింగాపురం గ్రామంలో పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వి రాజేశ్వరరావు అధ్యక్షతన గత శనివారం నాడు బహిరంగసభ జరిగింది

ప్రజాకవి శ్రీ కొత్త రాజిరెడ్డికి సభలో శ్రీ గుండవరం జగన్నాథరావు దుశ్శాలువతో సన్మానించారు. తమకు జరిపిన సన్మానానికి శ్రీ రాజిరెడ్డి స్పందిస్తూ "విజయ కిరణాలు" నుండి కొన్ని పద్యాలను అయన పఠించి వినిపించారు

శ్రీ రామలు బృందం వారు "ఇందిరా విజయం" బుర్రకథ చెప్పారు

ఆ తర్వాత శ్రీ వానమామలై జగన్నాథాచార్యుల అధ్యక్షతన కవి సమ్మేళనం జరిగింది

దయానంద సరస్వతి రేపు వెంకటాపురం కాలనీకి రాక

సికింద్రాబాద్, నవంబర్ 30

దయానంద సరస్వతీస్వామి గురువారం నాడు వెంకటాపురం కాలనీకి వచ్చి అక్కడి భజనమండలికి సంగీత పాఠశాలకు పారితోషికం ఇస్తారు

దివ్యజీవన సమాజ విద్యారావునగర్ శాఖ అధ్యాత్మాన్ని పురస్కరించుకొని ఆయన అక్కడికి వస్తున్నారు,

వ్యవసాయ పట్టభద్రులకు భూముల కేటాయింపు

సేద్యానికి పెట్టుబడి బ్యాంకు సమకూరుస్తుందని ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్, నవంబర్ 30

వ్యవసాయ శాస్త్ర పట్టభద్రులకు వ్యవసాయం చేసుకొనడానికి భూములు కేటాయించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ముఖ్యమంత్రి పి వి నరసింహారావు నేడు విధానసభలో వెల్లడించారు

నిరుద్యోగులైన వ్యవసాయ పట్టభద్రులకు ప్రభుత్వం భూమి కేటాయించిన పక్షంలో వ్యవసాయానికి పెట్టుబడి పెట్టడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంసిద్ధత తెలియచేసిందనీ, ఏజన్సీ ప్రాంతాలలోతప్ప మిగతా ప్రాంతాలలో ప్రభుత్వానికిచెందిన బంజరుభూములు బహీనపర్గాలవారికి కేటాయిస్తున్నందువల్ల ఈపట్టభద్రులకు ఏజన్సీ ప్రాంతాలలో మాత్రమే భూములు ఇవ్వడానికి వీలుంటుందని ప్రభుత్వం ఈ విషయం పరిశీలిస్తుందనీ ఈ పట్టభద్రులలో ఎందరు నిరుద్యోగులుగా ఉన్నదీ వారికి ఎంతభూమి అవసరమో వివరాలు అడిగిన తరువాత పట్టభద్రం తగునిష్టయం గైకొంటుందని ముఖ్యమంత్రి చెప్పారు

శ్రీ సి.వి. కె. రావు అంతకుముందు ఈ సమస్యను ప్రస్తావించి వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి పట్టాలు పొందుకొని బయటకువస్తున్న విద్యార్థులకు ఉద్యోగాలు లభించడంలేదని పండితాదిమంది వ్యవసాయ పట్టభద్రులు నిరుద్యోగులుగా ఉన్నారనీ, వారికి ఉపాధికల్పించడం ప్రభుత్వం బాధ్యత అనీ అన్నారు

వరంగల్ ఇనుప పారిశ్రామిక సంఘం

వరంగల్ నవంబర్ 30

రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఇటీవల శ్రీ మడిపల్లి కొమురెల్లి అధ్యక్షతన ఇనుప పారిశ్రామిక సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది ఈ క్రింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు

అధ్యక్షుడు: శ్రీ మడిపల్లి కొమురెల్లి, ఉపాధ్యక్షుడు: శ్రీ కందకట్ల మల్లయ్య, కార్యదర్శి: శ్రీ మందల రామస్వామి, సహాయ కార్యదర్శి శ్రీ పాషామియా, అర్థసైజింగ్ కార్యదర్శి: శ్రీ వి సుదర్శన్ రావు, కోశాధికారి శ్రీ చిలువూరి గోవింద రావు

ఢిల్లా ప్రాంతంలో డ్రైనేజి పథకాల పరిశీలనకు జిల్లా స్థాయి కమిటీలు

విధానసభలో బిల్లు ఆమోదం

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్ నవంబర్ 30

కృష్ణా గోదావరి డెల్టా ప్రాంతాలలో జిల్లాకు ఒక డ్రైనేజి కమిటీని ఏర్పాటుచేయడానికి వీలుగా డ్రైనేజ్ సెస్సును సవరించే బిల్లును నేడు రాష్ట్రవిధానసభ ఆమోదించినది.

ఇంతకు పూర్వం ఈ బిల్లు అమలులోనిది డెల్టా ప్రాంతాన్ని నాలుగు డివిజనులుగా విభాగించి కమిటీలను వేశారు

డివిజన్ స్థాయిలో కమిటీలు అవసరం లేదని డెల్టా ప్రాంతంలో జిల్లాకు ఒక కమిటీ చొప్పున విస్తృత పాతపద్ధతిపై ఏర్పాటు చేస్తే అని మురుగు నీటి పారుదల పథకాలు అమలును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ బోర్డుకు తగు సలహాలు ఇవ్వగలవని ప్రభుత్వం అభిప్రాయపడినది

డెల్టా ప్రాంతంలోని మూలుగు యజమానులకు వసూలుచేసే ఏడాది చొప్పున కాక ఆరు సంవత్సరాల కాలానికై డ్రైనేజి సెస్సు చలించమని నోటీసు ఇవ్వడానికై ఈ బిల్లు డ్రైనేజి సెస్సు చట్టాన్ని సవరించుతున్నది

ఈ బిల్లును మర్యాదకం నీటి వనరులు డ్రైనేజి శాఖ మంత్రి పి జనార్దన్ రెడ్డి ప్రతిపాదించారు

పి సీతారామరావు (ఇ) డ్రైనేజి సెస్సు నుండి తుప్పానుదిబ్బ తిన్న పాటాలను మినహాయించాలని పనరీక్ష ఒక బాయిదా చొప్పున సెస్సును వసూలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

సి హెచ్ నాగయ్య (స్వ) డివిజనల్ కమిటీలో ఉండటం వల్లనే ప్రయోజనం ఉంటుందని అభిప్రాయపడినారు ఆర్ సత్యనారాయణరాజు (కమ్యూనిస్టు) ఎ శంకరరావు (అధికార కాంగ్రెస్) సి వి కె రావు (ఇ) కుడివుడి ప్రభాకరరావు (అధికార కాంగ్రెస్) మాట్లాడారు

సిద్దిపేటలో ఎన్.సి.సి. దినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

సిద్దిపేట నవంబర్ 30

సిద్దిపేటలోని విద్యా సంస్థలకు చెందిన ఎన్. సి. సి యువ సైనికులు ప్రత్యేక ఉన్నత పాఠశాల ఆవరణలో గత ఆదివారంనాడు ఎన్ సి. సి 28వ వార్షికోత్సవము జరిపారు పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ నయ్యుద్ మొయినుద్దీన్ వందనసీకారాలు చేసారు

రాష్ట్రపతి ఎన్ సి సి డైరెక్టర్ మొదలైనవారు పంపిన సందేశాలను చదివారు

ఈ సందర్భంగా ప్రభుత్వ సూతనోన్నత పాఠశాల ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఎన్ సి సి యువసైనికులు విన్యాసములు ప్రదర్శించారు

ధాన్యం కొనుగోలుకు కార్పొరేషన్ చర్యలకై అసెంబ్లీలో విజ్ఞప్తి

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్ నవంబర్ 30

ఇప్పుడిప్పుడే మార్కెట్‌కు వస్తున్న ధాన్యం నిల్వలను కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ద్వారా ఆహార ధాన్యాల కార్పొరేషన్ అధ్వర్యంలో సేకరించేటట్లు చూడాలని నేడు విధాన సభలో పలువురు సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు

వరిపంట కోతలు ప్రారంభించారని కొత్తధాన్యం మార్కెట్‌కు రావడం మొదలైనదనీ శ్రీ బి నిరంజనరావు (ఇండి) తెలుపుతూ, ఆహార ధాన్యాల కార్పొరేషన్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యనందున మిల్లర్లు, దళారీ దోపిడీదారులు గురవుతున్నారని ఏర్పాటుచేశారు ఆహార ధాన్యాల కార్పొరేషన్ అధ్వర్యంలో ధాన్య సేకరణకై కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేసేటట్లు ప్రభుత్వం చూడాలని ఆయన కోరారు

గత సంవత్సరం ధరలు తగ్గుముఖం పట్టుతున్నందున ఆహార ధాన్యాల కార్పొరేషన్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని సివిల్ సరఫరాల శాఖ మంత్రి శ్రీ చలా సుబ్బారాయుడు తెలియచేశారు ఈ సంవత్సరం కూడా ధరలు నిర్ణీత స్థాయికన్న తగ్గుముఖం పట్టితే ఆహార ధాన్యాల కార్పొరేషన్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని మంత్రి అన్నారు

ధాన్యం ధర యిప్పటికే తగ్గిందని ధరలు యింకా పడిపోవడానికి పూర్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని శ్రీ నిరంజనరావు చెప్పారు

ఆహార ధాన్యాల కార్పొరేషన్ గత ఏడాది నిర్ణీత ధరలకు ధాన్యం కొనగొలు చెయ్యలేదుకాబట్టి పంట తప్పినా ప్రకటన చేశారని శ్రీ చాదిలాల్ గోపాలకృష్ణయ్య వాదించారు

కార్పొరేషన్ గత సంవత్సరం ధాన్యం కొనుగోలు చెయ్యలేదనీ, అందువల్ల రైతులు మిల్లర్ దోపిడీకి గురయ్యారని శ్రీ పూల సుబ్బయ్య (మితవాది కమ్యూ) కూడా వాదించారు

ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్న మార్కెట్ ధర తక్కువగా ఉన్నపుడు మాత్రమే కార్పొరేషన్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మంత్రి శ్రీ సుబ్బారాయుడు చెప్పారు తనడుకూడా నిర్ణీత ధరకు ధాన్యం కొనడానికి ప్రభుత్వం సిద్ధమేనని మంత్రి చెప్పారు

కార్లు, మోటార్ సైకిళ్ళ పన్నుపై లెవీబిల్లుకు అసెంబ్లీ ఆమోదం

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్ నవంబర్ 30

మోటారుకార్లు మోటారుసైకిళ్ళవాహనం పన్నుపై రూపాయకు పదిపైసలు చొప్పున లెవీ విధించడానికి ప్రభుత్వానికి అధికారమిచ్చే బిల్లును విధానసభ నేడు ఆమోదించింది ఈ లెవీ 1972జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వస్తుంది

బంగ్లాదేశ్ శరణార్థుల సహాయార్థం అదనంగా వనరుల సేకరించాలన్న కేంద్ర ప్రభుత్వం సూచనమేరకు ఈ అదనపు లెవీ విధిస్తున్నారు

రవాణాశాఖ మంత్రి శ్రీ గోపాలనాయుడు ఈ బిల్లు ను ప్రవేశపెడుతూ, వైయ్యేటకార్లు స్కూటరుమోటారు సైకిళ్ళపై మాత్రమే ఈ లెవీ వసూలు చేస్తారని వివరించారు

ఈ బిల్లును ప్రతిపాదించి సేకరణకు సహకారం కోరుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీనర్సరావెయ్య ప్రతిపాదించినసవరణలతో సహా ప్రతిపక్ష సభ్యుల సవరణలన్నింటిని తోసిపుచ్చి సభ ఈ బిల్లును ఆమోదించింది

సామాన్య ప్రజల ముఖ్యంగా మోటారు సైకిళ్ళ యజమానులపై భారంపెంచే ఈ బిల్లును ఆమోదించడంపట్ల నిరసన తెలుపుతున్నానని సీపీఐ శ్రీమతి ఈశ్వరీబాయి రికార్డ్ చేసారు

ఈ లెవీనుండి మోటారుసైకిళ్ళను మినహాయించాలని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గొతుబచ్చన కోరారు

ఈ బిల్లువల్ల మధ్యతరగతి ప్రజలకు నష్టం కలుగుతుందని బానిలాల్ అన్నారు

ఈ బిల్లు అయోమయంగా వున్నదని శ్రీ బద్రీవిశాల్ పిత్తి అన్నారు

శ్రీ సి వి కె రావు శ్రీ సత్యనారాయణ రాజుకూడా ఈ బిల్లును విమర్శించారు.

క్రీడాభూమి

రెండవ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఒక వికెట్ నష్టానికి 21 పరుగులు

బ్రిస్బేన్, నవంబర్ 30 (రాయిటర్)

ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీలో వెస్టిండీస్ టీం మొదటి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్ నష్టానికి 284 పరుగులు సాధించిన తర్వాత కెప్టెన్ సోబర్స్ డిక్లేర్ చేసారు మొదటి ఇన్నింగ్స్‌లో ఆంతకు ముందు ఆస్ట్రేలియా జట్టు నాలుగు వికెట్ నష్టానికి 889 పరుగులు చేసింది

104 పరుగుల తేడా ఉన్నప్పటికీ నాలుగవ రోజు సోబర్స్ ఆట డిక్లేర్ చేసారు

రెండవ ఇన్నింగ్స్ పారంభించిన ఆస్ట్రేలియా ఒక వికెట్టు నష్టానికి 21 పరుగులు మాత్రమే సాధించింది అయితే వర్షం వల్ల టీ విరామ సమయం తర్వాత ఆట సాగలేదు

ఆసియా టేబుల్ టెన్నిస్ పోటీలు వాయిదా

న్యూఢిల్లీ నవంబర్ 30 (పి టి ఐ)

వచ్చే ఫిబ్రవరి నెలలో జరుగుతూలో జరుగనున్న టేబుల్ టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలను సెప్టెంబర్ మాసానికి వాయిదా వేసా భారత టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ నిర్ణయించింది

సెంట్రల్ జోన్ స్కూల్స్ క్రికెట్ ఫైనల్స్‌లో ఉత్తరప్రదేశ్ విజయం

నాగపూర్ నవంబర్ 30 (యు ఎన్ ఐ)

అలిండియా స్కూల్స్ క్రికెట్ సెంట్రల్ జోన్ ఫైనల్స్‌లో 86 పరుగుల తేడాతో ఉత్తరప్రదేశ్ జట్టు రాజస్థాన్‌ను ఓడించింది

ఆంధ్రప్రదేశ్ పోలీసు క్రీడోత్సవాలకు ప్రారంభోత్సవ

12 కోట్లకు పెరిగిన మంజీరా పథకం రెండవదశ అంచనా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 30

మంజీరా నీటిసరఫరా ప్రాజెక్టు రెండవ దశకు సవరించిన అంచనాల ప్రకారం 11 కోట్ల 98 లక్షల రూపాయల ఖర్చవుతుంది

విధానసభలో నేడు శ్రీ ఎం రాజారామ్ మరి కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఉపముఖ్యమంత్రి శ్రీ వి సుబ్బారెడ్డి ఈ వివరాలు వెల్లడించారు

ప్రాజెక్టు మొదటి దశకుగాను 3 కోట్ల 75 లక్షల రూపాయలు ఖర్చవుతుందని మొదట అంచనా వేశారు అయితే ఈ అంచనాను సవరించినప్పుడు ఖర్చు 8 కోట్ల 34 లక్షల రూపాయలవుతుందని అనుకున్నారు ఇదే విధంగా మొదట 7 కోట్ల 7 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చవుతుందనుకున్న ప్రాజెక్టు రెండవదశ వ్యయం 11 కోట్ల 97 లక్షలకు పెరిగింది

జనసంఘ సభ్యుడు శ్రీ అన్నదాత మారవరావు ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కావిలాం గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ హైదరాబాద్‌లోనూ పరిసర ప్రాంతాలలోనూ నెలకొల్పే పరిశ్రమలకు నీరు సరఫరా చేయవలసి ఉంటుంది గనుక ఖర్చు అంచనాలను సవరించవలసి వచ్చిందని ఉప ముఖ్యమంత్రి వివరించారు భూములకు చెల్లించే నష్టపరిహారం పెరిగడం కూడా అంచనాలు పెరగడానికి దోహదం చేసిందని ఆయన తెలియజేసారు

ఆసియా దూరప్రాచ్య దేశాలలో ప్రచారానికి యాహ్యాదూత పయనం

న్యూఢిల్లి, నవంబర్ 30 (యు.ఎన్.ఐ.)

భారత ఉపఖండంలో ఏర్పడిన ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితిపై వైఖరిని వివరించేయడానికై పాకిస్తాన్ అధ్యక్షులు యాహ్యాఖాన్ ప్రత్యేక దూతగా ఆసియాలోను మధ్యప్రాచ్య దేశాలలోను జియావుద్దీన్ పర్యటించనున్నారు పాకిస్తాన్ వ్యవహారాలలో జియావుద్దీన్ ముఖ్యుడు. జియావుద్దీన్ నేడు లోక్సభకు జయలుదేరి వెళ్లారు అక్కడినుండి ఆయన జకార్తా, సింగపూర్, కౌలాలంపూర్‌లకు వెళ్ళగలరు

జిల్లా సెలెక్షన్ కమిటీలకు నామినేషన్ పద్ధతి

ప్రభుత్వం ఆలోచిస్తున్నదని విధాన సభలో వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 30

జిల్లా పరిషత్తులు ఏర్పాటు చేసే జిల్లా సెలెక్షన్ కమిటీలలో వెనుకబడిన తరగతులు అల్ప సంఖ్యాకులు షెడ్యూల్డు కులాల ప్రతినిధులను చేర్చే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పంచాయతీ శాఖ మంత్రి శ్రీ కోట రామస్వామి నిన్న విధాన సభలో తెలిపారు

వరంగల్ కోటయ్య (ప్రతిపక్ష కాంగ్రెస్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ నామినేషన్ పద్ధతిని తిరిగి ప్రవేశ పెట్టాలో లేదో ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన అన్నారు

సికింద్రాబాదులో సెకండరీ గ్రేడు ట్రెయినింగ్ కాలేజీ

ఎయిడెడ్ స్కూలుటీచర్ల గిల్డ్ నాయకుని విజ్ఞప్తి

సికింద్రాబాద్, నవంబర్ 30

సికింద్రాబాద్ ఉపాధ్యాయులకు హిందీలోకి శిక్షణ ఇవ్వడానికి ఆంధ్ర మతంలోనిచ్చిన తెలంగాణా ఎయిడెడ్ ప్రయివేట్ స్కూలుటీచర్ల గిల్డ్ సికింద్రాబాదు పశ్చిమ మండలం కార్యదర్శి శ్రీ కె లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని అభినందించారు.

సికింద్రాబాదు, బోలారం తదితర ప్రాంతాల ఉపాధ్యాయుల సౌకర్యార్థం సికింద్రాబాదులో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు శిక్షణాశాలలు కల్పించాలని ఆయన కోరారు.

కొడంగల్‌లో బాలల దినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)
అచ్చంపేట నవంబర్ 30

నెహ్రూజయంతి సందర్భములో కొడంగల్ టీచర్స్ కాలేజీలో బాలల దినోత్సవము అర్థరాత్రి ఉత్సవం జరిగింది

ఉదయము బాలబాలికల ప్రతిభలను పోటీలు అంటే పోటీలు వక్తృత్వ పోటీలు జరిగినవి సాయంత్రము సమితి ప్రెసిడెంటు శ్రీ కె శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన కాలేజి హాలులోపల సాంస్కృతిక కార్యక్రమములు జరిగినవి కాలేజి ప్రిన్సిపాలు శ్రీ వి వెంకటయ్య విద్యార్థులకు బహుమతులు పంచినప్పు బాలానందం సమితి కార్యదర్శి పాలను ప్రశంసించారు విశేషంగా సమితి కార్యదర్శి శ్రీ ఎం రామచంద్రారెడ్డి ఆధ్యక్షతన జరిగినది

చిన్న పత్రికల ఎక్స్‌గ్రేషియా నుంచి చెల్లింపులో ప్రత్యేక సౌకర్యం

న్యూఢిల్లి, నవంబర్ 30 (యు.ఎన్.ఐ.)

పత్రికలపై ఒక్కొక్క ప్రతికీ రెండు పైసల పంటున విధించిన ఎక్స్‌గ్రేషియా చెల్లింపు విషయంలో 50 వేల ప్రతుల సర్క్యులేషన్ కలిగిన పత్రికలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తారు

ఎక్స్‌గ్రేషియా కింద 50 శాతాన్ని వడ్డీతో సహా అమ్మినప్పుడూ, మిగతా 50 శాతాన్ని వచ్చే నెలాఖరులోగా చెల్లించేటట్లు ఈ సౌకర్యం కల్పించినట్లు ఒక అధికార ప్రకటనలో తెలియజేసారు

వచ్చే డిసెంబర్ నెలాఖరువరకు ఈ సౌకర్యం అమలులో ఉంటుంది

కొడగల్‌లో పాఠశాల భవన నిర్మాణానికై పంచాయతీ నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)
అచ్చంపేట నవంబర్ 30

ఆత్మకూర్ పంచాయతీ సమితిలోని కొడగల్ గ్రామంలో 24 వేల రూపాయల వ్యయంతో పాఠశాల భవనం నిర్మించడానికి గ్రామ పంచాయతీ నిర్ణయించింది భవన నిర్మాణానికిగాను గ్రామస్థులు 2400 రూపాయలు విరాళంగా ఇచ్చారు. పంచాయతీ సభ్యుల విరాళములు సేకరించే కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె వెంకయ్య సహకరించినందుకు సర్పంచ్ శ్రీ శతేందర్ రెడ్డి ఆయనను అభినందించారు

డిసెంబర్ 4 నుండి వెనుకబడిన తరగతుల సంఘటన సదస్సు

సికింద్రాబాద్, నవంబర్ 30

అఖిలభారత వెనుకబడిన తరగతులు షెడ్యూల్డ్‌కులాల షెడ్యూల్డ్ తరగతుల అభ్యుదయ సంఘటన సదస్సు డిసెంబర్ 4వ, 5వ తేదీలలో సికింద్రాబాద్‌లోని గ్రాయిన్‌బజార్ ఎంప్లాయీస్ దర్బారులో జరుగుతుందని ఈ ఒక ప్రకటన విడుదల కార్యదర్శి శ్రీ జి కృష్ణరావు తెలియజేసారు

పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు బిందేశ్వరప్రసాద్ యాదవ్, దండపత్ యాదవ్ (అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) పాల్గొంటారు.

వెనుకబడిన తరగతులు షెడ్యూల్డ్ కులాలు, ఆదివాసుల సభ్యులందరూ సదస్సులో పాల్గొనవలసినదని శ్రీ జి కృష్ణరావు విజ్ఞప్తి చేసారు

ఆసియా దేశాలలో నిరుద్యోగుల సంఖ్య 50 కోట్లకు చేరేసూచన

అంతర్జాతీయ కార్మికసంస్థ ప్రకటన

జనీవా, నవంబర్ 30 (ఎ పి)

ఆసియాదేశాలలో త్వరితగతిన ఉద్యోగావకాశాలను కల్పించకపోతే 1980 సంవత్సరంనాటికి నిరుద్యోగుల సంఖ్య దాదాపు 50 కోట్లకు చేరుతుందని అంతర్జాతీయ కార్మికసంస్థ నిన్న ప్రకటించినది.

వచ్చే శనివారంనాడు సెరాన్‌లో ప్రారంభం కానున్న ఆ అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆసియా ప్రాంతీయ సమావేశం సందర్భంగా అంతర్జాతీయ కార్మికసంస్థ డైరెక్టర్ జనరల్ జాన్ పెన్న పత్రంలో పైవిధంగా తెలిపారు

అంతర్జాతీయ కార్మికసంస్థ డైరెక్టర్ జనరల్ ఆసియాదేశాలలో నిర్వహించిన సర్వే కార్యక్రమాన్ని బట్టి ప్రస్తుతం నిరుద్యోగులుగా ఉన్నవారికి ముప్పుందు ఉద్యోగార్థులు కానున్న అదనపు యువకులకు భవిష్యత్తు ఆశాజనకంగా లేదని ఆ పత్రంలో చెప్పారు.

ప్రొద్దుతిరుగుడు మొక్కల పెంపకానికై కేంద్ర పథకం

న్యూఢిల్లి, నవంబరు 30

శాస్త్రీయ పద్ధతులలో పొద్దు తిరుగుడు మొక్కల పెంపకాన్ని ప్రచారం చేసేందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని మంజూరు చేసింది ఆ పథకంవల్ల 1971-72లో 3 రాష్ట్రాలలో మొత్తం 900 హెక్టార్ల భూమిలో ప్రొద్దు తిరుగుడు మొక్కలను శాస్త్రీయ పద్ధతులలో పెంచే విధానాలను అమలు పరుస్తారు ఈ 12 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి.

ఈ పథకం కింద పెట్టుబడి అర్థులకు గాను హెక్టారు ఒక్కంటికి 810 రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం సబ్సిడీనిస్తుంది అందువల్ల 1971-72లో మొత్తం రూ. 2 లక్షల 70 వేల ఖర్చుకాగలదని అంచనా.

తక్కువ కాలంలో, మంచి రకమైన పొద్దు తిరుగుడు పువ్వులను అధికంగా పండించాలనీ, ఆ పంటకు శాస్త్రీయమైన విధానాలను అనుసరించాలనీ, ఈ పద్ధతులన్నింటికీ కలిగే ప్రచారం కల్పించాలనీ ఈ పథకం ఉద్దేశం అందువల్ల పొద్దు తిరుగుడు పూలఉత్పత్తి విషయంలో సమగ్ర కార్యక్రమం చేపట్టాలనేది దీని ప్రధాన లక్ష్యం కాకపోతే పరిశ్రమకు అనుబంధం కర్మాగారాలకు వస్తుందని అశిస్తున్నారు

కళ్యాణమస్తు సమితిలో 20 వేల ఎకరాలలో ధనియాల పంట

అనంతపురం, నవంబర్ 30

కళ్యాణదుర్గ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పి వి చౌదరి మరియు శ్రీ ఎం. కుబ్బాయుడు సమితి సహాయ పౌర సంబంధాల అధికారి శ్రీ ఎం శ్రీనివాస తీర్థ ఈ సమితిలోని ఖుదూరి సెక్టార్లలో కలిగువ్వ, దగువరి రామసాగరం దుద్దెకుంట అంకంపల్లి, గంగవరం, అప్పలాపురం సి.డి. వెంకటరెడ్డి పల్లి గ్రామాలలోని ధనియాల పంట పొలాలను సందర్శించారు.

ఇక్కడి ధనియాలపైరు బాగా పూత పూసింది

ఇదివరకు తగులను నివారించేందుకు ఈ పొలాలకు కనీసం ఏడు ఎకరాలకు కలిగి చొప్పున గంధకం చల్లించవలసిన అవసరం ఉన్నదని తెలిసింది

ఈ ఏడాది ఈ సమితిలో మొత్తం 20 వేల ఎకరాలలో ధనియాలపంట వేసారు దీనివల్ల మొత్తం 60 లక్షల రూపాయల విలువగల పంట లభిస్తుందని భావిస్తున్నారు

గత సంవత్సరం ఈ పొలాలలో 12 వేల ఎకరాలలో మాత్రమే ఈ పైరు వేసారు

గిరిజనుల ఆహార అలవాట్లలో మార్పుకై నిపుణుల సూచన

అచ్చంపేట సమితి ప్రాంతంలో సర్వే

(ఆంధ్రభూమి విలేకరి)
అచ్చంపేట, నవంబర్ 30

జాతీయ పోషకాహార పరిశోధనా సంస్థ శాస్త్రజ్ఞులు మానవ పరిణామశాస్త్ర పండితులు శ్రీ డి హనుమంతరావు డాక్టర్ సత్యనారాయణ ఇటీవల అచ్చంపేట పంచాయతీ సమితిలోని గిరిజన గ్రామాలలో పర్యటించి గిరిజనుల ఆహార సంబంధమైన అలవాట్లను పరిశీలించారు

గుడిబండి, పదిహేనాబాద్ పెబ్బాల్లపల్లి మాదారం, మాదారం కాలనీ, వెంకటేశ్వరం వెంకటేశ్వరపావి, వృద్ధి, మన్ననూరు బొమ్మనపలి గ్రామాలలో వారంరోజుల పాటు పర్యటించి ఈ గ్రామాలలోని గిరిజనుల ఆరోగ్య స్థితిని పరీక్షించారు. వారి జీవన పరిస్థితులను ఆహార సంబంధమైన అలవాటును పరిశీలించి తగు సూచనలు చేసారు

ఈ ప్రాంతంలో పోషకాహార పథకం అమలు జరుగుతున్న ప్రదేశాలలో బాలుర ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి వారికి ఇస్తున్న ఆహారంలో చేయవలసిన మార్పులను గురించి కూడా స్టాక్ అధికారులకు సూచించారు

ఈ ప్రాంతంలో గిరిజనుల జీవన పరిస్థితులను మెరుగుపర్చడానికి గైకొంటున్న చర్యలను మన్ననూరు గిరిజన సహకార సంఘం జేనేజర్ శ్రీ రామచంద్రారెడ్డి ఈ నిపుణులకు వివరించారు.

పోషకాహార పథకం అమలులో ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా డెవలెప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఎడ్వార్డ్ పువ్వల్ వివరించారు

కామారెడ్డిలో శిశు ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్, నవంబర్ 30

కామారెడ్డి పట్టణ అస్పత్రిలో లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన శిశు ఆరోగ్య కేంద్రానికి జిల్లా గవర్నర్ శ్రీ వి రంగారావు ఇటీవల ప్రారంభోత్సవం చేసారు.

కామారెడ్డి వైద్యాధికారి డాక్టర్ ఎల్. కాశ్యాం గిర్జి అతిథులకు స్వాగతం చెప్పారు

కామారెడ్డి నగరంలో అస్పత్రిలో లయన్స్ క్లబ్ నిర్మించిన శిశుకేంద్రానికి శ్రీ రంగారావు ప్రారంభోత్సవం చేసారు

నిజామాబాద్ పట్టణ పద్మశాలి యువజన సంఘం ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్, నవంబర్ 30

నిజామాబాదు పట్టణంలోని పద్మశాలి యువకులు ఆదివారమునాడు ఇక్కడి పద్మశాలి భవనములో శ్రీ అంకం రాములింగం (జిల్లా పద్మశాలిసంఘ కార్యదర్శి) అధ్యక్షతలో సమావేశమై పద్మశాలి యువజన సంఘము నూతన కార్యవర్గం ఎన్నికలు జరుపుకున్నారు ఉద్యోగపర్వోన్నవారు ఎన్నికయ్యారు

డాక్టర్ డి కిషన్ అధ్యక్షులు శ్రీ గాదాసి నరసయ్య ఉపాధ్యక్షులు, శ్రీ కొర్లపల్లి లక్ష్మీపతి ప్రధానకార్యదర్శి శ్రీ తుమ్మ పోశెట్టి సహాయ కార్యదర్శి శ్రీ కొర్లగల వెంకటరాములు కోశాధికారి.

కొమ్మపరపు సుబ్బారావు శ్రద్ధాంజలి సభ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 30

ఇటీవల దివంగతులైన విఖ్యాతనటుడు సేవకులు కొమ్మపరపు సుబ్బారావుకు శ్రద్ధాంజలి సమర్పించే నిమిత్తం నాంపల్లి లోని పీపుల్స్ ప్లాజా నిలయంలో మొన్న సంతాప సమావేశం జరిగినది

దేవస్థానాలయం అధ్యక్షులు డాక్టర్ ఆక్కినేపల్లి నరసింహారావు అడ్వొకేట్ మాదిరాజు రామారావు వెనుకబడిన నిలయం కార్యదర్శి శ్రీ ఎం. కృష్ణమూర్తి ప్రభృతులు సుబ్బారావు వేమనబాబా నిలయానికి చాలా కాలం కలిసి ఉన్నతపాఠశాలకు చేసిన సేవలను ఉగడించారు.

సమావేశంలో సంతాపతీర్మానాన్ని ఆమోదించారు

మహారాష్ట్రలో ఎస్.ఎస్.పి శాసనసభ్యుడు అధికార కాంగ్రెస్‌లో చేరిక

బొంబాయి, నవంబర్ 30 (యు.ఎన్ ఐ)

పూర్వపు సంయుక్త సోషలిస్టుపార్టీకి చెందిన శాసనసభ్యుడు శ్రీ ఎస్ డి మోరె నిన్న అధికారకాంగ్రెస్‌లో చేరారు

ప్రజాస్వామ్యం సోషలిజం జాతీయవాదం పరిరక్షణకై తాను అధికారకాంగ్రెస్‌లో చేరుతున్నట్టు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

లోహ, ఖనిజ విషయాల సంస్థల సమస్యలపై చర్చ

న్యూఢిల్లి నవంబర్ 30

గనులశాఖ ఆధ్వర్యం క్రింద పని చేస్తున్న ప్రభుత్వ రంగంలోని పదినంస్థల ప్రధానాధికారులు ఉత్పత్తి, నిర్వహణ వ్యవహారాలలో ఎదుర్కొంటున్న ఉమ్మడి సమస్యలగురించి చర్చించేందుకుగాను ఇటీవల ఇక్కడ సమావేశమయ్యారు ఈ సమావేశానికి ఉక్కుగనుల శాఖ మంత్రి శ్రీ ఎస్ మోహన కుమారమంగళం అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఉక్కుగనులశాఖ సహాయమంత్రి పానబాక్ లక్ష్మి తదితర సీనియర్ అధికారులూ పాల్గొన్నారు

సమగ్రమైన ఆర్థికాభివృద్ధికి కొన్ని ఖనిజ, తదితర ఖనిజాలు ఎంతగా దోహదం చేస్తున్నవో తెలియచేస్తూ ప్రభుత్వ రంగంలోని సంస్థలలో ప్రస్తుతం బాగా తగ్గుముఖంలోనున్న ఉత్పత్తి సాంగవ పథకాలలోని మిగిలిన కాలంలో పెంపొందించడానికి ప్రయత్నించవలసిందిగా శ్రీ కుమారమంగళం ఉద్బోధించారు.

మహబూబ్‌నగర్ కళాశాల వార్షికోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)
మహబూబ్‌నగర్ నవంబర్ 30

మహబూబ్‌నగర్ గర్ల్స్ నైట్స్ కళాశాల వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ జరిగింది.

సికింద్రాబాద్‌లోని సరోజినీదేవి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అనందిరావుగోట అధ్యక్షత వహించారు

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంగ్లీషు ప్రొఫెసర్ వి వి శేషాద్రి ముఖ్యఅతిథి

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వెంకటరావు అతిథులను సభికులను పరిచయం చేసారు. కళాశాల విద్యార్థులు కరిస్మా తుపానుబాధితుల కోసం 1100 రూపాయలు విలువచేసే బ్యాంకెట్టు వసూలించినట్టు తెలిపారు

విద్యార్థి సంఘాధ్యక్షురు శ్రీ సత్యనారాయణ అతిథులకు స్వాగతంచెప్పారు కార్యదర్శి శ్రీ వెంకటలక్ష్మారెడ్డి నివేదిక సమర్పించారు.

ఉపాధ్యక్షురు శ్రీ ఇమ్యుల్‌లాల్ వందన సమర్పణ చేసారు

ఆదిలాబాద్ కళాశాల ఉపాధ్యాయ సంఘం

ఆదిలాబాద్ నవంబర్ 30

ఆదిలాబాద్ కళాశాల ఉపాధ్యాయుల సంఘ వార్షిక సమావేశంలో ఇటీవల ఈ కింద కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు

అధ్యక్షుడు శ్రీ జి.సి.రెడ్డి కార్యదర్శి శ్రీ కె పవనరావు

శ్రీ ఆర్. గంగారెడ్డి

అచ్చంపేటలో స్త్రీలకు సంతాన నిరోధక శస్త్రచికిత్సల శిబిరం

(ఆంధ్రభూమి విలేకరి)
అచ్చంపేట, నవంబర్ 30

అచ్చంపేటలో డిసెంబర్ మొదటి వారములో స్త్రీలకు సంతాన నిరోధక శస్త్రచికిత్సల శిబిరం ప్రారంభించడానికిగాను ఇటీవల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు చెందిన వైద్యాధికారులు వివిధ నిర్వాహకులు వంధ్యాయతీ సమితిలోని గ్రామసేవికల సమావేశం జరిగింది మహబూబ్‌నగర్ జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ విజయ మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు

సి ఆర్ దాసి కిరంలోని గుడారములలో నెలరోజులపాటు స్త్రీలకు సంతాననిరోధక శస్త్రచికిత్సలు సింహసారనీ 200 శస్త్రచికిత్సలు చేయాలని లక్ష్యమనీ డాక్టర్ విజయమోహన్ రెడ్డి తెలియచేశారు

గ్రామ సేవికలు లక్ష్యసాధనకై సహకరించాలని సమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్ గోపాల్ రెడ్డి కోరారు.

తహసీల్దార్ శ్రీ షేక్ గులామ్‌అలీ పాల్గొంటారు

డాక్టర్ దామోదర్ రెడ్డి డాక్టర్ జి వరాయుడు డాక్టర్ వి విశ్వనాథం డాక్టర్ ఎస్. ఎ బాదర్ ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు

ఇబ్రాహింపట్నంలో యాదవ సంఘం

ఇబ్రాహింపట్నం, నవంబర్ 30

హైదరాబాద్ జిల్లా ఇబ్రాహింపట్నంలో యాదవ సంఘం గత ఆదివారంనాడు ఏర్పాటుచేసి ఈ కింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ జనిగ సత్యయ్యయాదవ ఉపాధ్యక్షుడు శ్రీ మారమోని మల్లయ్యయాదవ, ప్రధానకార్యదర్శి శ్రీ టి ఎస్ నర్సింగరావుయాదవ్, సహాయకార్యదర్శి శ్రీ మంతన రాములయాదవ్ నిర్వహణ కార్యదర్శి శ్రీ కె రాములుయాదవ్, కోశాధికారి శ్రీ చింతం రామయ్యయాదవ్ మరి 7 మంది సభ్యులు.

చేతుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జ, మొటమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడేవారో అది తప్పక నయమగును

టెక్స్‌మో
చెఱకుగడ యంత్రము
TEXMO
టెక్స్‌మో ఇండస్ట్రీస్
మేట్టుపాళయం రోడ్డు, కోయంబత్తూరు-2
శాఖ:
మద్రాసు, మదురై, సేలం, సికంద్రబాద్, తిరుచ్చి, విజయవాడ.
VGK-TI-392

మీకు, మీకుటుంబం కాఱకు
ఈ విశ్వవిఖ్యాతిగాంచిన కుటుంబ సబ్బు
కుటికురా సబ్బు నుండి వెలువడు అపరిమితమైన మరుగు రోజంతా మిమ్ములను తాజాగా ఉంచుటకు విజయవంతమైన తేజాన్ని, వినూత్న సౌందర్యాన్ని కల్గించుటకై మీ చర్మాన్ని సదా పోషిస్తుంది.
Cuticura Soap
మీకు, మీ కుటుంబం కోసం నేడే కుటికురా సబ్బు కొనండి
కుటికురా సబ్బు
విశ్వ విఖ్యాతిగాంచిన కుటుంబ సబ్బు

దేవరకొండ ప్రైమరీ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి

దేవరకొండ నవంబర్ 30

దేవరకొండ నియోజకవర్గ ప్రాథమికోపాధ్యాయ సంఘం ప్రతినిధులు శ్రీ నలార్, శ్రీ పురి జాల శ్యామలయ్య శ్రీ ఎస్ ఆర్ హుస్సేన్, శ్రీ పి శరభలింగం ఇటీవల కలిసిన కాలం నుండి వారి సమస్యలు పరిష్కారం కాకపోవడం మిగిలిన సమస్యలను వివరించారు. డి. డి. ఎ బిల్లుల చెల్లింపు నిర్లక్ష్యం, క్రమబద్ధం చేయవలసిన ఆవశ్యకత 1969-70 సంవత్సరములో పనిచేసిన ఉపాధ్యాయుల పదోన్నతి నెం:బరు 400 తేది 16-2-71 ప్రకారం సివిలేజ్ లీవులు 1970 లో గ్రామసహాయకి ఎన్నికలలో పనిచేసిన ఉపాధ్యాయులు సిజ్యేవన్ లీవులు, ఇవ్వవలసిన ఆవశ్యకత గురించి వివరించారు.

దేవరకొండ ప్రాథమికోపాధ్యాయుల జీతములు అక్టోబరు 1971 నుండి, నిమ్మకాలపు జీతములతోనవా రాకపోవుటమే, తెలుపగా ఈ సమస్యలను సానుభూతితో పరిశీలిస్తానని పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని శ్రీ చంద్రకాంత్ హామీ ఇచ్చారు.

150 సంవత్సరాల నుండి

సంప్రదించండి:

డాక్టర్: మాలిక్ ఎమ్ బి బి ఎస్

బలము, శక్తి, అన్ని విధములైన బలహీనతకు నమ్మకంగాను ప్రత్యేకంగాను వయంచేయగల నిపుణులు, వద్యవృత్తి 150 సంవత్సరాల నుండి వారి వంశపారంపర్యమని మరువకండి

సంప్రదించు వేళలు:

ఉ: 9.00 నుండి 1-00 గంటలు
సా 5.00 నుండి 8.00 గంటలు

మోడరన్ డిస్పెన్సరీ

